జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :84 పేజీలు 8 వెల : 5 ఆదివారం 14 డిసెంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



2లో..

## తిరువనంతపురంలో కాషాయ జెండా

కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం

101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ

కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన

పని-చేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ

తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు.



## నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే

**విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

**డాన్‌బాస్కో పాఠశాల స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి నారా లోకేశ్**

తాడేపల్లి: 'నా ఉన్నతికి నా ఉపాధ్యాయులే కారణం. ఏ స్థాయికి వెళ్లినా విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలు, గురువును మర్చిపోకూడదు' అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి– తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎర్రబాలెం వద్ద ఉన్న డాన్‌బాస్కో తెలుగు మీడియం ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వర్ణోత్సవ శిలాఫలకాన్ని, ఆధునికీకరించిన సైన్స్ ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు. పాఠశాల వ్యవస్థాపకుడు రెవ.ఫాదర్ థామస్ చిన్నప్ప విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ.. 'చదువుకునే సమయంలో ఎక్కువ సమయం ఉపాధ్యాయులతోనే గడుపుతాం. ఈ రోజు నేను ఈ స్థాయికి వచ్చానంటే ఉపాధ్యాయిని మంజులా మేడం, నారాయణ, రాజారెడ్డి మాస్టార్లు కారణం. ఏ స్థాయికి వెళ్లినా చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సాయం అందించాలి. జీవితంలో విలువలతో కూడిన నిర్ణయాలను తీసుకోవాలి. అన్ని సమస్యలనూ ఒక వ్యక్తి లేదా ఓ వ్యవస్థ తీర్చలేవు. అందరూ కలిసి పనిచేసినప్పుడే ఆశించిన మార్పు వస్తుంది. డాన్‌బాస్కో పాఠశాలను దేశంలోనే అద్భుత పాఠశాలగా తీర్చిదిద్దుతాం.

తెలుగు రాష్ట్రాల్లో 35 డాన్‌బాస్కో పాఠశాలలు విద్యతో పాటు విలువలను అందిస్తున్నాయి. ఎయిడెడ్ వ్యవస్థ రద్దయి మూడేళ్లవుతోంది, తమను ఆదుకోవాలని గతంలో ఆ విద్యాసంస్థల ప్రతినిధులు కోరారు.

విద్యా శాఖ మంత్రిగా అండగా నిలుస్తాను' అని పేర్కొన్నారు. సెకండరీ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్ కమిషనర్ శ్రీనివాసులరెడ్డి, విజయవాడ బిషప్ జోసఫ్ రాజారావు, ఫాదర్ సంతియాగు థామస్, మంగళగిరి డాన్‌బాస్కో ప్రతినిధి రెక్టర్ ఫాదర్ చిన్నప్ప, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడొద్దు

**పోలవరం ఎమ్మెల్యే బాలరాజుతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**

**జనసేన ఎమ్మెల్యేలతో భేటీల్లో తొలి సమావేశం**

**పోలవరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

అమరావతి: 'ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో ఏ దశలోనూ రాజీ పడకూడదు. గెలిచిన ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రజలకు సంతృప్తి కలిగించేలా పని చేయాలి' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధితో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. దీనిలో భాగంగా జనసేన ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరితో ఆయన విడివిడిగా (వన్ టూ వన్) భేటీ కానున్నారు. శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో తొలి సమావేశం నిర్వహించారు.

ఏడాదిన్నర కాలంలో పోలవరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. పెండింగ్ పనుల గురించి తెలుసుకున్నారు. నియోజకవర్గానికి దక్కిన నామినేటెడ్ పోస్టుల అంశాన్ని ఉప ముఖ్యమంత్రి చర్చించారు. ఎమ్మెల్యేలే సమస్యల్ని గుర్తించి, పరిష్కరించాలి'అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ఎమ్మెల్యేలూ ఆ దిశగా వెళ్లాలి. ఐఎస్ జగన్నాథపురం పర్యటనకు వచ్చినప్పుడు తిమ్మనకుంట– గవరవరం రోడ్డు లేక రెండు దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న అంశాన్ని ఒక మహిళ నా దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి సమస్యలను ఎమ్మెల్యేగా గుర్తించి పరిష్కరించేలా పని చేయాలి' అని పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యేతో అన్నారు. కూటమి ధర్మాన్ని అనుసరిస్తూనే జనసేన పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో విస్తృతం చేయాలని చెప్పారు. పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే బాలరాజు ఉప ముఖ్యమంత్రికి అందించారు. సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ పేరెత్తితేనే వణికిపోతున్నారు



**ఆనా సింహాలమన్నారు..నేడు గ్రామ సింహాల్లా మారారు**

**కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్**

అమరావతి: మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయ
ారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారన్ని ÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు.



## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

**కలుషితాహారం కేసులు కనిపించడం లేదా**

**మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?**

**సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం**

2లో..

విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిందు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు.



2లో..

## ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

**సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?**

**కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి**

**బండి పిఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం**

## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ



2లో..

**ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే**

**ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు**

## ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు మెస్సీ

**ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రత్యేక అతిథులతో భేటీ**



హైదరాబాద్: గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ప్రపంచ ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్ మెస్సీ శనివారం హైదరాబాద్‌కి చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన మెస్సీకి అభిమానులు, అధికారులు అపూర్వ స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా చారిత్రక ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్న మెస్సీ, అగ్రశ్రేణి అతిథులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో మెస్సీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని మెస్సీతో ముచ్చటించారు. ఇటువంటి చారిత్రక రాజప్రాసాదంలో ప్రపంచ క్రీడా దిగ్గజం అడుగుపెట్టడంతో నగరంలో సరికొత్త సందడి నెలకొంది. ప్యాలెస్ కార్యక్రమం అనంతరం, మెస్సీ నేరుగా ఉప్పల్ స్టేడియంకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన హై–వోల్టేజ్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆయన పాల్గొన్నారు. మెస్సీని చూడటానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో స్టేడియం కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా, 'జెర్సీ నంబర్ 10' ధరించిన అభిమానులు ఉప్పల్ స్టేడియాన్ని నీలి–తెలుపు రంగుల సంద్రంగా మార్చేశారు. ఈ

ఉదయం

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

హైదరాబాద్:: రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి

దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల




పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సీతో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా

వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

# హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ: ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరిం చింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు

మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

హనుమకొండ:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది.



ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది

తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు.

అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

# 66 మంది విద్యార్థులకు అస్వస్థత



హైదరాబాద్: హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే అస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు.చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.



# తిరువనంతపురంలో కాషాయ జెండా

తిరువనంతపురం: తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు




పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్రూలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# మెస్సీ రాకతో కోల్‌కతాలో గందరగోళం

కోల్‌కతా:కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం అ÷-జ్గ౦÷ంటీనా ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీని సత్కరించే కార్యక్రమంలో పెద్ద గందరగోళం చెలరేగింది. ఈ కార్యక్రమంలో మెస్సీని చూడటానికి వేలాది మంది అభిమానులు గుమిగూడారు. కానీ వాళ్లు ఈ ఫుట్‌బాల్ స్టార్‌ను కనీసం చూడలేకపోవడంతో స్టేడియంలో పెద్ద గందరగోళం మొదలైంది. తమ అభిమాన స్టార్‌ను కలవ లేకపోవడంతో అభిమానులు కోపంతో స్టేడియంలో కుర్చీలు, వాటర్ బాటిల్స్ విసిరి పెద్ద గొడవ సృష్టించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ.. కేవలం మెస్సీని చూడటానికి రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చు చేసి టిక్కెట్లు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. అయినప్పటికీ తాము తమ అభిమాన ఆటగాడిని ఒక్కసారి కూడా చూడలేకపోయినట్లు తెలిపారు. స్టేడియంలో చెలరేగిన గందరగోళం తర్వాత ఈవెంట్ నిర్వాహకుడు సత్రద్రు దత్తాను అరెస్టు చేసినట్లు లా అండ్ ఆర్డర్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడిజి) జావేద్ షమీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని అన్నారు. 14 ఏళ్ల తర్వాత మెస్సీ భారతదేశానికి వచ్చారు. ప్రస్తుతం ఈ ఫుట్‌బాల్ స్టార్ 'గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా దేశంలోని పలు రాష్ట్రాలను సందర్శించనున్నారు. అందులో భాగంగా ఆయన మొదట సందర్శించిన రాష్ట్రం పశ్చిమబెంగాల్, అక్కడ అభిమానులు గొడవ సృష్టించిన తర్వాత ఈ టూర్ ఈవెంట్ మేనేజర్ సత్రద్రు దత్తాను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సత్రద్రు దత్తా 'ఏ సత్రద్రు దత్త ఇనిషియేటివ్' బ్యానర్ కింద పని చేస్తున్నారు. ఆయన గతంలో పీలే, డియెగో మారడోనా, కాఫు వంటి దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారులతో భారతదేశంలో ఈవెంట్‌లు నిర్వహించారు. తాజాగా ఆయన కోల్‌కతాలోనే కాకుండా వివిధ నగరాల్లో మెస్సీ పర్యటనలను నిర్వహిస్తున్నారు. కోల్‌కతా తర్వాత, మెస్సీ హైదరాబాద్, ముంబై, ఢిల్లీలను సందర్శించనున్నారు.

## ఉప్పల్ స్టేడియంలో అరుదైన ఘట్టం

హైదరాబాద్:: అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో

ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

ఏపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

హైదరాబాద్: ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు.2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు.

# వసూళ్లు మానుకోండి

హైదరాబాద్: ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందరెగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## ఆకాంక్షిత జిల్లాల జాబితాలో దేశంలోనే అగ్రస్థానం కడప

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా అమలు చేసిన వినూత్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పనితీరులో కడప జిల్లా దేశంలోనే అగ్రస్థానాన్ని సాధించింది. వివిధ రంగాల్లో చూపిన విశేష ప్రగతికి గాను కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు.న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో నీతి ఆయోగ్ అధికారులు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను ప్రత్యేక అవార్డుతో సత్కరించారు. విద్య, ఆరోగ్యం, పోషణ, తాగునీరు%-%పారిశుద్ధ్యం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో కడప జిల్లా సాధించిన ఫలితాలను నీతి ఆయోగ్ ప్రత్యేకంగా ప్రశంసించింది. జిల్లా స్థాయిలో సమన్వయంతో రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో పథకాల సమర్థ అమలు వల్లే ఈ విజయమని నీతి ఆయోగ్ పేర్కొంది.అదేవిధంగా కడప జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు అదనంగా రూ.7.50 కోట్ల నిధులను మంజూరు చేయడానికి నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ఈ నిధులను ఆరోగ్యం, విద్య, మహిళా%-%శిశు సంక్షేమం, మౌలిక సదుపాయాల బలోపేతానికి వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, జిల్లాలోని అధికారుల బృందం, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగానే ఈ గౌరవం లభించిందన్నారు. కడపను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ను ఘనంగా సన్మానించిన వీరశైవ లింగాయత్ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ను వీరశైవ లింగాయత్ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాను కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.శనివారం రోజున తుగ్గలిలోని నాగేంద్ర నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.రానున్న రోజులలో మరిన్ని పదవులను పొందాలని తెలియజేసినట్లు బాడదా కౌశిక్ తెలియజేశారు.పార్టీ కోసం కృషి చేసిన వారికి పార్టీ ఎల్లప్పుడు గుర్తిస్తుందని వీరశైవ లింగాయత్ టిడిపి సాధకార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగాశ్రీ ఆంజనేయస్వామికి పూజలు.

**హొళగుంద, ఉదయం న్యూస్:**



మండల కేంద్రంలో స్థానిక 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ అగ్రహారం ఆంజనేయ స్వామి, దేవాలయంలో శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా ఉదయం నుంచి స్వామివారికి జలభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ ,దేవునికి పెద్ద ఎత్తున పూల మాలతో అలంకరించారు. అలాగే భక్తులు అనుకున్న మొక్కుబడులు తీర్చుకున్నారు.దేవాలయనీకి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విడతలవారీగా ప్రతి గ్రామంలో మంచి జరిగేలా చూస్తాం - జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప

**ఉదయం న్యూస్ :దేవనకొండ డిసెంబర్ 13**





దేవనకొండ మండలం కుంకనూరు గ్రామంలో జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప వీధుల్లో పర్యటించారు.పర్యటనలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు, అలాగే జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి ప్రజలకు తెలియజేశారు.గ్రామంలోని బి.సి కాలనీలో రహదారులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు మహిళలు తెలియజేయగా, ఆ సమస్యను వెంటనే గమనించిన వెంకప్ప గారు త్వరలో బి.సి కాలనీలో రహదారి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ను సత్కరించిన డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ,బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.
అనంతరం డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావితరాలకు మహిళలు బాసటగా నిలవాలి....

### మహిళలు విద్యావంతులైతే ఆర్థికంగా కుటుంబం బాగుంటుంది... శ్రీనివాస కళ్యాణములో పాల్గొన్న రేణిగుంట కెనరా బ్యాంక్ మేనేజర్ శివకుమార్....



**రేణిగుంట:డిసెంబర్ 13 ఉదయం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్రీయ సేవా సమితి మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమండ్యం లోని చిన్మయి గీత ఆశ్రమము నందు శ్రీనివాసా కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ,అంగరంగ వైభవంగా, గోవింద నామ స్మరణం తో వేద పండితుల మంత్రాలతో 300 మంది మహిళలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రేణిగుంట కెనరా బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ మహిళలను కుటుంబాలలోని మహిళలను బాగా చదివించి బావి తరానికి వెలుగులు ఇవ్వాలని తెలిపారు.రాస్ సంస్థ చిన్నపిల్లలు మొదలు వృద్ధులు వరకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. బాలికలకు, సుకన్య సమృద్ధి యోజన ,జీవనజ్యోతి, సురక్ష యోజన, విద్యా రుణాలు గురించి తెలిపారు. తీసుకున్న రుణాల ద్వారా చిన్నచిన్న యూనిట్లు పెట్టి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్యాంకుకు చెల్లించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నందున వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమాలు నిర్వహణ కాకుండా ఆధ్యాత్మికం వైపు సంఘాల సభ్యులను నడిపిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల క్రమశిక్షణ బలపడుతుందని ఆయన పేర్కొన్నారు నేటితర మహిళలు భయం వీడి చైతన్యం కలిగి ఉండాలని తెలిపారు. ఆడపిల్లలను చదివించడం ద్వారా కుటుంబానికి భవిష్యత్తు మంచి ఆస్తిని ఇచ్చిన వాళ్లమవుతామని చెప్పారు. నిరుపేదలకు బియ్యం, దుప్పట్లు, చేతి కర్రలు, చీరలు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి పవిత్రానంద, రాస్ సిబ్బంది నాగేశ్వర్ రావు, ఫీల్డ్ అధికారి తేజ, ఎన్ఆర్ఎన్ రాణి, తోపాటు క్లస్టర్ లీడర్లు వనజ, జయలక్ష్మి, ఆర్ జయలక్ష్మి,పాల్గొన్నారు

# దేవర రాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..!

**రాయచోటి, డిసెంబర్ 13: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి లో వెలసిన పురాతనమైన దేవర రాయి ఆలయ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన దేవర రాయి ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ చెప్పారు శనివారం తన చైర్మన్ ఎంపికకు సహకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి టిడిపి నేతలు మౌర్యారెడ్డిలతోపాటు ఇతర నేతలను కలిసి వారిని శాలువులతో సత్కరించారు వారి నుండి ఆలయ చైర్మన్ సత్కారాలు సన్మానాలు అందుకున్నారు. సంబేపల్లి దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి చైర్మన్ కునాసి సుబ్బరాజు యాదవ్ ఎంపిక కు సహకరించిన మన మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తమ్ముడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి అన్న గారు మరియు కుమారుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి గారిని కలిసి విడి విడి గా సన్మానం చేస్తున్న సుబ్బరాజు యాదవ్ దేవపట్ల గ్రామ నాయకులు రెడ్డిమల్లు భాస్కర్ రెడ్డి సంబెపల్లి మండలం ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి రెడ్డిమల్ల అమర్ నాద రెడ్డి వెస్ట్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బాలకొండ రెడ్డి మోటాకట్ల నాయకులు నంద యాదవ్ 100 ఎకరాల గోవర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అన్నమ్మయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం. లు ముఖ్యమంత్రి సహ నిధ అనారోగ్యం తో బాధపడుతున్న వారికి వరం లాంటిదని డాక్టర్: మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి చెప్పారు శనివారం పలువురు బాధితులకు చెక్కులను అందజేశారు.అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గం, గాలివీడు మండలం తలముడిపి గ్రామానికి చెందిన లింగసాని చెన్నారెడ్డి అనారోగ్య సమయ్య తో బాధపడుతూ మెరుగుయన వైద్యం తమ సంత ఖర్చులతో చేయంచుకొని హాస్పిటల్ వారు ఇచ్చిన మెడికల్ బిల్స్ ను మంత్రివర్యులు కార్యాలయం నందు సహాయ నిధి కోసం ఇచ్చినారు. మంత్రివర్యుల సిఫారస్సు లేఖ ద్వారా వచ్చిన 1,44,000/- రూపాయల చెక్కు ను ఈరోజు తలముడిపి గ్రామ నాయకులు రెడ్డప్ప రెడ్డి గారి సమక్షంలో బాధితుడికి అందించడం జరిగింది.చెక్కు అందుకున్న చెన్నారెడ్డి గారు గౌరవ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

## వెంకటేశ్వర పల్లి సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని

**వేడుకుంటున్న పండుగ శ్రీకాంత్**

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




వెంకటేశ్వర పల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పండుగ శ్రీకాంత్ ప్రజల నుంచి విశేష స్పందన:
వెంకటేశ్వర గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న పండుగ శ్రీకాంత్ గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని గ్రామస్తులతో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి పండుగ శ్రీకాంత్ మాట్లాడుతూ. గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం పండుగ శ్రీకాంత్ గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. సర్పంచి అభ్యర్థి పండుగ శ్రీకాంత్ ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, వెంకటేశ్వర పల్లి గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు.
సర్పంచ్ అభ్యర్థి పండుగ శ్రీకాంత్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని వెంకటేశ్వర పల్లి గ్రామస్తులను వేడుకుంటున్నారు.

## పురుషులతోపాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా సమాజంలో రాణించాలి...



### తాడిపత్రి నియోజకవర్గ వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి...

### వాహనాల చట్టంలో డ్రైవింగ్ లైసెన్స్ ముఖ్యమైన అంశం...

**తాడిపత్రి డిసెంబర్ 13(ఉదయం న్యూస్):**

తాడిపత్రి పట్టణంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపడం చట్టరీత్యా నేరం అందువలన పేద ఆటో డ్రైవర్లు డ్రైవర్ లైసెన్స్ లేని కారణంగా పెనాల్టీ ల భారంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. జీవనం గడపడమే కష్టం, వారు సమాజంలో చట్టాలను గౌరవించే విధంగా, ప్రయాణికులకు జవాబుదారీగా, క్రమశిక్షణతో నడుచుకొని ఉండాలన్న ఆశయంతో నేను నా కుమారుడు వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఈరోజు పదిమంది ఆటో డ్రైవర్లకు ఉచితముగా డ్రైవర్ లైసెన్సులు మరియు యూనిఫామ్ డ్రస్సును కూడా పంపిణీ చేస్తున్నాము. అలాగే పురుషులతోపాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా ఎదిగి సమాజంలో రాణించాలన్నదే మా ఆశయం. ఆసక్తిగల మహిళలు ముందుకు వస్తే వారికి ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటుచేసి మరియు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు డ్రైవర్ యూనిఫామ్ కూడా ఉచితంగా ఏర్పాటు చేయగలం. నేను నా కుమారుడు విఆర్. వెంకటేశ్వర రెడ్డి పేదలకు పక్షపాతిగా సేవాభావంతో సేవలు చేయడం జరుగుతుంది. ఎవరి వలన ఏదో లబ్ధి చేకూరుతుందని ఆశించి ఈ సేవా కార్యక్రమాలు చేయడం లేదు. ముఖ్యంగా యువత సేవాభావాన్ని అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని మేము కోరుతున్నాము .వాహనాల ఇన్స్పెక్టర్ల పేద ఆటో డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేసే విషయంలో త్వరగా మంజూరు చేయగలరని ఆశిస్తున్నాము...



## మైనారిటీ యువతి పెండ్లికి “రావుల” చేయూత.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

పిలిస్తే పలుకుతూ తెలిస్తే వస్తా అంటూ పదవి ఉన్నా లేకున్న నిత్యం ప్రజాసేవయే లక్ష్యం అంటూ ముందుకు సాగుతున్న మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి ఈ రోజు ఒక పేద మైనార్టీ యువతి పెండ్లికి అండగా నిలిచారు.

పట్టణములో 15వార్డుకు చెందిన చాంద్ బీ జైన్ టైలర్ కూతురు హసీనా వివాహం ఉన్నదని మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకురాగా స్పందించిన రావుల చంద్రశేఖరరెడ్డి 10వేల రూపాయలు వార్డు కౌన్సిలర్ బండారు.కృష్ణ చేతుల మీదుగా అందించారు.

కౌన్సిలర్ బండారు.కృష్ణ వ్యక్తిగతంగా 5000అందించారు.

అదేవిధంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ఒక బస్తా బియ్యం,2వేలు ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్, బండారు.కృష్ణ,డాక్టర్.డ్యానియల్,సురేందర్,ఇలియాస్,తాï¿½ెహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం

# సమస్యల పరిష్కారంపై స్పష్టతేది ?

-'కూటమిని' నిలదీసిన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

బద్వేలు ఉదయం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వంలో స్పష్టత కొరవడిందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆరోపించారు.శనివారం ఉదయం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన ఆ సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కారవుతాయని ఆశించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశే మిగిలిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కూటమి పెద్దలు ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు తమకు రావాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించడంతోపాటు 12వ పిఆర్సీని అమలు చేసి తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తారని భావించారన్నారు. అయితే పిఆర్సీ అమలు సంగతి అటుంచితే, పిఆర్సీ చైర్మన్ ను నియమించడంలో సైతం కాలయాపన చేస్తున్నారన్నారు. పిఆర్సీ గడువు ముగిసి రెండున్నరేళ్లు కావస్తున్నా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు డిఏలు చెల్లించాల్సి ఉండగా కేవలం ఒక్క డిఏ తోనే సరిపెట్టడం, డి.ఏ ల కోసం సైతం పోరాటాలు చేపట్టడంతో పాటు ఆ ఒక్క డి.ఏ కోసం ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించాల్సి రావడం మంచి పరిణామం కాదన్నారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిలను ఆరు మాసాలలోగా రోడ్ మ్యాప్ ప్రకటించి చెల్లిస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 8500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే చెల్లించిందని, మిగతా 25 వేల కోట్ల బకాయిల చెల్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించడం తగదన్నారు. 25 ఏళ్ల పైబడి సర్వీసును పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు ఇప్పుడు పరీక్షలు పెట్టడం ఏ మేరకు సబబని ఆయన ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చట్టసవరణకు ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. టెట్ కత్తిని ఉపాధ్యాయుల మెడపై వేలాడదీస్తే ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు విద్యా బోధన జరగదనే విషయాన్ని గుర్తించాలన్నారు. బోధనేతర కార్యక్రమాలలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయబోమనే మాటకు కట్టుబడాలని డిమాండ్ చేశారు. నిరంతరం ఏదో ఒక స్కీమ్ పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడి చేయడం మానుకోవాలని హితవు పలికారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక అమలు పేరుతో సెలవు దినాలను, ఆదివారాలను సైతం హరించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఆటవిడుపు, విశ్రాంతి లేని విద్యాబోధన ఉపాధ్యాయులకే కాక, విద్యార్థుల మానసిక స్థాయికి మంచిది కాదనే మానసిక విశ్లేషకుల సూచనలను ప్రభుత్వం పట్టించుకోకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. పాఠశాల పరిసరాల వరకు విస్తరిస్తున్న మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను నియంత్రించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పై చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందించేందుకు జనవరి మూడు నాలుగు తేదీలలో పశ్చిమగోదావరిలోని భీమవరంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ జి.గోపీనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఘన నివాళులు

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ మున్సిపాలిటీ 22వ వార్డు వాస్తవ్యులు వరంగల్ ఎన్ఐటి కాలేజీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న పాలగిరి వెంకటసుబ్బారెడ్డి(42) మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి వారి పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్



డిసెంబర్ 13 : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు బోయిన్ పల్లి ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్,జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. బోయినపల్లి ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో నేడు ఆదివారం 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910 ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయండి

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



రాష్ట్ర మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు ఆళ్లగడ్డ పట్టణ మున్సిపాలిటీకి రావడం జరిగింది.అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నం నందు జరగనున్నాయి. ముఖ్య ఉద్దేశ్యం ఈనెల 30వ తేదీ నుంచి జనవరినెల నాలుగో తేదీ వరకు జరిగే మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు నాగరాజు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మున్సిపాలిటీలు పర్యటనలో భాగంగా ఆళ్లగడ్డ పట్నానికి రావడం జరిగింది మరియు ఆళ్లగడ్డ పట్టణ ప్రధాన కార్యదర్శి తల్లా శ్రీనివాసులు అధ్యక్షత వహించి ఈరోజు జరిగే సమావేశాన్ని జయప్రదం చేశారు.

ఉమామహేశ్వరరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్రంలో 4 లేబర్ కోడలను అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు బిల్లు పాసు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటల పని విధానానికి స్వాగతం పలుకుతున్నారని దేశ ప్రధాని మోడీ గారు దుర్మార్గమైన చట్టాలను ప్రవేశపెడితే రాష్ట్ర కుటుంబము చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఉద్యోగస్తులకు, కార్మికులకు ప్రజలకు క్షేమము మరచి ఇబ్బందులకు గురి చేసే లేబర్ కోడ్లను నియమించి అన్ని శాఖలను కూడా ప్రైవేటీకరణ చేయాలని ఆర్టీసీ ఆవరణలను ప్రైవేటీకరణ చేయాలని ఉద్యోగులకు, అన్ని శాఖల కార్మికులకుపి.ఆర్.సిలు అన్ని శాఖల కార్మికులకుఇవ్వకుండా ఇచ్చిన జీతాన్ని తీసుకొని పనిచేసే విధంగా కట్టు బానిసలుగా చేయాలి అనే ప్రయత్నంలో భాగంగా మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేస్తూ ఉన్నది మోడీకి తలవగి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేకుండా మరియు కొంటామన్న ధాన్యాన్ని కొనకుండా రైతులను ఇబ్బంది పెట్టడం కమీషన్ వ్యాపారస్తులను బలపరిచి రైతుల నాశనాన్ని కోరారుఅకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని చెప్పి ఆదుకోకపోవడం విఫలమయ్యారనివిఫలమయ్యారని గత ప్రభుత్వంలో జీతాలు పెంచక ఎన్నో అవస్థలు అవలంబించారని ఈ ప్రభుత్వం అన్ని శాఖల పరంగా కాంట్రాక్టు కార్మికులను పర్మిట్ చేస్తామని చెప్పి ఆ ఊసే లేదని 60 నుంచి 62 సంవత్సరాల వరకు రిటైర్మెంట్ సర్వీసు విధానాన్ని నిర్వహణలో నిర్వహించే విధంగా చేయాలని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని మున్సిపాలిటీ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేవని మున్సిపాలిటీ రంగంలో పనిచేసే కార్మికులు వేయాప్రాసులు పడి ప్రజల యొక్క ఆరోగ్యాలను మనసులో ఉంచుకొని మంచి సేవలు అందిస్తూ మున్సిపాలిటీ శాఖలో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో త్యాగాలకు ముందుండి చేస్తున్న కార్మికులను ప్రభుత్వము మరిచిందని ఇప్పటికైనా ప్రభుత్వము కళ్ళు తెరిచి దుర్మార్గమైన నాలుగు కోడ్లను రద్దు చేయాలని ఎన్నో పోరాటాల ద్వారా కార్మికుల యొక్క జీవోలను సాధించుకున్నారు.

పాత విధానాలను అవలంబించి కార్మికులను ఆదుకోవాలని లేని పక్షంలో పోరాటాలకు సిద్ధం కావాలని అవసరమైతే నిరవధిక సమ్మెలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ అఖిలభారత మహాసభలలో తప్పక నిర్ణయాలు తీసుకుంటామని మా ఐక్యతను పోరాటాల ద్వారా చూపుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తూ 4 లేబర్ కోడులను రద్దు చేస్తూ ఎంతోమంది కార్మికులు ప్రాణాలు వదిలి అందరి కోసము ఈ జీవోలను సాధించుకున్నారు. పాత జీవోలను అమలు చేయాలని ఉమామహేశ్వరరావు రాష్ట్ర మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

## రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 700 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

పోలింగ్,కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్



డిసెంబర్ 13: ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు ఈ సందర్భంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎన్నికల విధులకు సంబంధించి దిశానిర్దేశం చేశారుఎస్పీ మాట్లాడుతూ%ౌ%ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు రెండవ విడత ఎన్నికల నిర్వహణకు రూట్ మొబైల్స్ : 26 జోనల్ టీమ్స్ : 07 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో),క్విక్ రియాక్షన్ టీమ్స్ : 03,స్ట్రయికింగ్ ఫోర్స్:02 ఏర్పాటు చేసి మొత్తం 700 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు

పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ సమయంలో, కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని సూచించారు.రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద లేదా రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల నియమావళిని ప్రజలు పాటిస్తూ,పోలీసులకు సహకరించి స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటివరకు జిల్లాలో 9 కేసులు నమోదు,రూ. 23,28,500/- నగదు సీజ్,అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వహించిన దాడుల్లో 93 కేసుల్లో 1387 లీటర్ల మద్యం సీజ్,

224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య,సిఐలు, ఎస్ఐ లు సిబ్బంది ఉన్నారు



## నూతన మందిర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి గారు

నూతన మందిర ప్రతిష్ట లో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, ఉదయం న్యూస్, డిసెంబర్ 13 :

నరసరావుపేట పట్టణంలోని టౌన్ చర్చి నందు నూతన మందిర ప్రతిష్ట ఆరాధనలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి తో పాటు మొరబోయిన శ్రీనివాసరావు, మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, ఆర్ కె. పెద్దిరెడ్డి, కందుల ఎజ్రా, కుక్కల పౌల్, మరియు చర్చి కమిటీ సభ్యులు వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సిబ్బందికి సెల్ ఫోన్లు పంపిణీ చేసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 13 :



పల్నాడు జిల్లా ఐసీడియస్ ప్రాజెక్ట్ అధికారి వారి ఆదేశాల మేరకు పిడుగురాళ్లలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ఫోన్లను పంపిణీ చేయడం జరిగింది. పిడుగురాళ్ల, గురజాల ఐసీడియస్ ప్రాజెక్టు అధికారిణుల రాజేశ్వరి, అపరంజి జ్యోత్స్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం అందజేసిన లేటెస్ట్ టెక్నాలజీ కలిగినటువంటి నూతన మొబైల్స్ ని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా సూపర్వైజర్లకు మరియు అంగన్వాడి కార్యకర్తలకు అందచేశారు.

## మైనర్ బాలికను మాదక ద్రవ్యాల ఉచ్చులోకి లాగిన వారిపై కఠిన చర్యలు తప్పవు


గుంటూరు, ఉదయం న్యూస్, డిసెంబర్ 13 :



మైనర్ బాలికకు, ఆమె కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితులకు సత్వర శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటాం అని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నబజార్ ప్రాంత నివాసితులైన ఒక దంపతుల కుమార్తె (17 సంవత్సరాలు), ఇంటర్మీడియట్ చదువుచుండగా, ఆమెకు ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన ఇద్దరు యువకులు ప్రేమ పేరుతో ఆమెను నమ్మించి, మాదక ద్రవ్యాల మత్తుకు అలవాటు చేసి, వాటికి బానిసగా మార్చినట్లు ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో తీవ్ర మానసిక ఆవేదనకు గురైన బాలిక తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఈగల్ ఐజీ ఏ.కే. రవికృష్ణ మరియు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, డ్యూటీలో ఉన్న వైద్యుల నుంచి బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై వివరాలు తెలుసుకుని, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అలాగే, డ్రగ్స్‌కు బానిసైన మైనర్ బాలికకు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించి, డీ-అడిక్షన్ కేంద్రం ద్వారా చికిత్స అందించి ఆమె సాధారణ స్థితికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈగల్ ఐజీ ఏ.కే. రవికృష్ణ మాట్లాడుతూ, సోషల్ మీడియా ద్వారా మైనర్ విద్యార్థినిని మాదక ద్రవ్యాల ఉచ్చులోకి లాగిన ఘటన అత్యంత తీవ్రమైనదని, ఈ కేసులో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం పూజా కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 13 :



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని భవనాసి కళ్యాణ మండపం నందు నిర్వహించిన భవనాసి వారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేఎం రెడ్డి దంత వైద్యశాల ఆధ్వర్యంలో బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు ఉచితంగా వైద్యం

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్



డాక్టర్ కే ఎంరెడ్డి దంత వైద్యశాల అధినేత నాకు కేం రెడ్డి నవ్యాంధ్ర బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు ఉచిత దంత వైద్యాన్ని అందించడం జరిగిందని డాక్టర్ కె ఎంరెడ్డి తెలిపారుఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నోటిని ఆరోగ్యంగా ఉంచుకుంటే ఎన్నో రకాల రోగాలను అరికట్టవచ్చని తెలిపారు ఈదంతవైద్యశాల శిబిరంలో నవ్యాంధ్ర బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు ఉచిత దంత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది బైక్ మెకానిక్ లకు ఉచిత దంత పరువు పరీక్షలు నిర్వహించి దంత వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా బైక్ మెకానిక్ సభ్యులకుపలు సూచనలు చేశారు దంతాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని జరిగే నష్టాలను వివరించారు కనీసం ఆరు నెలలకు ఒకసారి శుభ్రం చేయించుకోవాలని మానవ శరీరంలో గుండె ఊపిరితిత్తులు కిడ్నీలు అతి ముఖ్యమైనవని అలాగే దంతాలు కూడా వాటంత ప్రాధాన్యం ఉందని తెలిపారు 32 పన్నుల్లో ఒకటి పోయిన ఇబ్బంది ఏమి ఉండకపోవడంతో అందరూ తేలికగా తీసుకుంటారని అయితే మానవ శరీరంలో ఉన్న అవయవాలు సమర్థవంతంగా పనిచేసేందుకు శక్తినిచ్చేది మాత్రం దంతాలే అని తెలిపారు ఆహారాన్ని నమిలి మింగడానికి అవి దోహదపడుతుందని అప్పుడే శరీరానికి కావాల్సిన అంత శక్తి సమకూరుతుందని తెలిపారు నోటిని దంతాలను ఆరోగ్యంగా ఉంచుకుంటే ఎన్నో రకాల అనారోగ్య సమస్యలను అరికట్టవచ్చని తెలిపారు అనంతరం బైక్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ఇన్చార్జి అధ్యక్షుడు నూర్ భాషా ముఖ్య సలహాదారుడు రాముడు వన్ టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ సెక్రెటరీ గౌస్ మోహిద్దీన్ ట్రెజరీ అనిల్ జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ ఆచారి 10 మండలాల ఇంచార్జ్ అన్వర్ భాష 20 మండలాల ఇన్చార్జి బాలిరెడ్డి సభ్యులు ఉచిత దంత పరీక్షలు నిర్వహించిన డాక్టర్ కే ఎంరెడ్డి డాక్టర్ సింధుజ డాక్టర్ శ్రావణి లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బైక్ మెకానికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అభివృద్ధి,సంక్షేమం, పారిశ్రామికం, ఆధ్యాత్మికం అన్నింటిలో రాష్ట్రాన్ని అగ్రగామి గా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది












## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వ వైభవం

## రాష్ట్రంలో 1058 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.846 కోట్లు మంజూరు

## కర్నూలు నగరంలో రూ. 4.25 కోట్ల వ్యయంతో నిర్మించిన దేవాదాయ శాఖ కర్నూలు జోన్ పరిపాలనా కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి

**కర్నూలు, డిసెంబర్ 13:ఉదయం న్యూస్**

అభివృద్ధి,సంక్షేమం, పారిశ్రామికం, ఆధ్యాత్మికం అన్నింటిలో రాష్ట్రాన్ని అగ్రగామి గా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.శనివారం కర్నూలు నగరంలో రూ. 4.25 కోట్ల వ్యయంతో నిర్మించిన దేవాదాయ శాఖ కర్నూలు జోన్ పరిపాలనా కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టి.జి భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ హెడ్ ఆఫీస్ విజయవాడలో గొల్లపూడిలో ఉన్నట్లు గానే, రాయలసీమకు కర్నూలులో ఈ ఆధ్యాత్మిక భవనం ఏర్పాటు చేయడం అత్యంత సంతోషదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యాలయ సముదాయంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం తో పాటు ఇంజనీరింగ్, తదితర కార్యాలయాలు సముదాయాలు కూడా ఉన్నాయని, నూతన కార్యాలయం కర్నూలు నుండి కాణిపాకం పనిచేస్తుందన్నారు..ఆలయాల్లో పూజా కైంకర్యాలు, ఉత్సవాలు ఆగమ శాస్త్రం ప్రకారం పూజారులు, వేద పండితుల నిర్ణయాల మేరకే జరుగుతాయన్నారు.. పురాతన ఆలయాలు, వాటి కట్టడాలను సంరక్షించే విధంగా ఈ శాఖ పని చేస్తుందని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో దేవాదాయ శాఖలో 98 శాతం నెరవేర్చాం అని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 2372 మంది అర్చకులకు కనీస వేతనం కింద ప్రతి నెల రూ.15వేలు ఇస్తున్నామన్నారు. వేద విద్య నేర్చుకున్న 599 మంది అర్హులైన వేద పండితులకు సంభావన కింద నెలకు రూ.3 వేలు ఇవ్వడం జరుగుతోందన్నారు..ఆలయాల్లో పని చేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ. 25 వేల చొప్పున వేతనం ఇస్తున్న ప్రభుత్వం తమది అని మంత్రి పేర్కొన్నారు. ఆలయాల ట్రస్ట్ బోర్డులో పాలకవర్గంలో బ్రాహ్మణుల్లో ఒకరిని, నాయీ బ్రాహ్మణుల్లో ఒకరిని సభ్యులుగా చేర్చేందుకు చట్టం తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద ఆలయాలన్నింటిని టూరిజం సర్క్యూట్ కింద చేర్చి, టెంపుల్ టూరిజం ను రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు... డిప్యూటీ సీఎం, టూరిజం శాఖామంత్రి, దేవాదాయ శాఖ మంత్రుల ఆధ్వర్యంలో టెంపుల్ టూరిజం ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.. దేవాదాయ ఆస్తులను, ఆలయ భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు రాష్ట్రంలో 21 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ జరుగుతోందని, 74 ఆలయాల్లో వారానికి ఒకరోజు, రెండు రోజులు అన్నప్రసాద వితరణ చేస్తున్నామని మంత్రి తెలిపారు. 11 ఆలయాల్లో రాష్ట్ర పండుగలు నిర్వహిస్తున్నామని, ఇందులో వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయాన్ని చేర్చి రాష్ట్ర పండుగలు నిర్వహిస్తున్నామన్నారు. 20 ఆలయాల్లో 3700 గోవులను సంరక్షిస్తున్నామని, మూడు వేద పాఠశాలలు, ఏడు ఆగమ పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు వేదం నేర్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్యం కింద 2021 నుండి రూ.5వేల నుండి 10 వేలకు పెంచి రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నామని, 5821 ఆలయాల్లో ప్రతినెల రూ.10 వేల చొప్పున పూజారి అకౌంట్లో ఈ మొత్తాన్ని జమ చేస్తున్నామని మంత్రి వివరించారు.

పురాతన ఆలయాల పునర్నిర్మాణం కోసం కామన్ కింద నిధులను మంజూరు చేసి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు.. రాష్ట్రంలో 1058 ఆలయాలలో పునర్నిర్మాణ పనులు మరియు గతంలో ఆపేసిన పనులన్నింటికీ రూ. 846 కోట్లు నిధులు మంజూరు చేశామని, ఒకటి, రెండు ఏళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యం లో దేవాలయాలకు పూర్వ వైభవం వస్తోందని మంత్రి తెలిపారు.

కర్నూలు జిల్లాలో 153 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం రూ.18.36 కోట్లు, ఆలయాల పునర్నిర్మాణ పనుల కోసం రూ.14 కోట్లు, నంద్యాల జిల్లాలో 39 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ. 37.8 కోట్లు, ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ.50.12 కోట్లు, అనంతపురం జిల్లాలో ధూపదీప నైవేద్యాల కోసం 58.32 కోట్లు, ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ. 26.40 కోట్లు మంజూరు చేయడం జరిగిందని మంత్రి వివరించారు..

### ఘనంగా గోదావరి, కృష్ణా పుష్కరాలు

రాష్ట్రంలో గోదావరి కృష్ణ పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు..2027 జూన్ 26 నుంచి జూలై ఏడవ తేదీ వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు ఆగమ పండితులు, వేద పండితులు తేదీలను నిర్ణయించడం జరిగిందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి.. పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.. త్వరలో ఈ అంశంపై చీఫ్ సెక్రటరీ, ఇతర శాఖల కార్యదర్శిలు హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. పుష్కరాల నిర్వహణ లో భాగంగా కోనసీమ, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి తదితర ప్రాంతాల్లోని 31 ఆలయాల్లో పనులు మంజూరు చేశామని, వీటిని మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. 2028 లో కృష్ణా నది పుష్కరాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు, కృష్ణా పుష్కరాలు ఘనంగా జరిగాయని, అదే విధంగా ఈ సారి కూడా పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అభయ ఆంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరు..

**ఉదయం న్యూస్ . నందికొట్కూర్. డిసెంబర్.13**





మిడ్తూరు మండలం తలముడిపి గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, సామరస్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భక్తులందరికీ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, వీరం ప్రసాద్ రెడ్డి, కాతా రమేష్ రెడ్డి, వంగాల శివరాం రెడ్డి, భీమారావు బాలనాగిరెడ్డి తదితర తలముడిపి గ్రామ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాదాయశాఖ ప్రామాణిక నిర్వహణ విధానాల ప్రకారం దేవాలయాలను నిర్వహించాలి

దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలను మెరుగుపర్చాలి
దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**కర్నూలు , డిసెంబర్ 13 :**ఉదయం న్యూస్

-దేవాదాయ శాఖకు ప్రామాణిక నిర్వహణ విధానాలు వేదమంత్రాలతో సమానమని, ఆ మేరకు దేవాలయాలను నిర్వహించి శాఖ అభివృద్ధికి కృషి చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు లో డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కర్నూలు, నంద్యాల జిల్లాల దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...భక్తుల నుండి ఫిర్యాదులు రాకుండా దేవాలయాల్లో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు అర్చకులకు,వేదపండితులకు, ధూప, దీప, నైవేద్యాలకు, మరమ్మత్తులకు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న విధానాలపై ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతోందన్నారు. దేవాలయ పునర్నిర్మాణ పనులు, అసంపూర్ణంగా మిగిలిపోయిన నిర్మాణాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దేవాలయాల ఆదాయ వనరులను,ఆస్తులను పరిరక్షించే చర్యలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. దేవాలయ ప్రాంగణాలలో చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని, పారిశుద్ధ్య చర్యల్లో లోపాలు లేకుండా సమర్థవంతంగా చేయాలని మంత్రి ఆదేశించారు. శ్రీవాణి నిధుల ద్వారా దేవాలయాల నిర్మాణం కోసం తగిన ప్రతిపాదనలు పంపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్ , కమిషనర్ రామచంద్ర మోహన్ లు మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవలు, ప్రసాదంలో నాణ్యత, పారిశుద్యం తదితర అంశాల్లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, పండుగ రోజుకు, విశిష్ట దినాలలో దేవాలయాలను చక్కగా అలంకరించాలని సూచించారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్ లాల్ , కమిషనర్ రామచంద్ర మోహన్ , రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ , డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, సూపరిండెంట్ ఇంజనీర్ సతీష్ , అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి , మద్దిలేటి స్వామి ఈవో రామాంజనేయులు , మహానంది , ఉరుకుంద ఈరన్న తదితర దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు,ఇంజనీర్లు తదితరులు హాజరయ్యారు.

# నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఆరుగురు బాలలను రక్షించిన అధికారులు

**నంద్యాల, డిసెంబర్ 12**ఉదయం న్యూస్

: నంద్యాల జిల్లా అధికారుల అప్రమత్తతతో మరో పెద్ద బాల కార్మిక/మానవ అక్రమ రవాణా ఘటన బయటపడింది. బీహార్‌కి చెందిన నలుగురు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరు బాలలను అనంతపురం, అనంతరం అక్కడి నుంచి బెంగళూరు పట్టణాల్లో పని కోసం తీసుకెళ్తుండగా శుక్రవారం రైలులో గుర్తించారు. గాజులపల్లి సమీపంలో నంద్యాల రైల్వే స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో బాలల అనుమానస్పద ప్రయాణాన్ని అధికారులు గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. నంద్యాల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, బచ్పన్ బచావో ఆందోళన్, రైల్వే పోలీసులు, హెర్డ్స్ ఎన్జీవో సంయుక్తంగా బాలలను వారి ఏజెంట్ల నుంచి రక్షించారు. చిన్నారులను పని కోసం తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, ఈ రవాణా వలయంలో ఉన్న వారిని గుర్తించేందుకు దర్యాప్తును ప్రారంభించారు.తరువాత చిన్నారులను ఉమ్మడి కర్నూలు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరిచారు. తాత్కాలిక వసతి కోసం వారిని కడపలోని గవర్నమెంట్ చిల్డ్రెన్ హోమ్ ఫర్ బాయ్స్‌కు తరలించారు. సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్. జుబైదా బేగం మాట్లాడుతూ పిల్లల పూర్తి వివరాలు, కుటుంబ నేపథ్య నివేదికలు వచ్చిన వారిని వారి స్వస్థలాలకు పంపించే ప్రక్రియ చేపడతామని తెలిపారు. "సంబంధిత జిల్లాల సీడబ్ల్యూసీలు విచారణ నివేదికల ఆధారంగా బాలలను తల్లిదండ్రులకు అప్పగిస్తాయి," అని ఆమె వెల్లడించారు.ఈ రక్షణ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు పాటిల్ సంజీవ రెడ్డి, కె. మధు సుధాకర్, డీసీపీవో స్వప్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# విధాన నిర్ణయాలలో అధ్యాపకులను భాగస్వాములు చేయాలి

అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం ( ఏ బి ఆర్ ఎస్ ఎం) కర్నూలునగర సభ్యుల సమావేశం కర్నూల్ లోని డాక్టర్ అబ్దుల్ హుక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ఈరోజు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన
ఏ బి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై. వి. రామిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు, పాఠ్యాంశాల రూపకల్పన, మూల్యాంకన విధి విధానాలు, ప్రవేశాల మార్గదర్శకాలు, మొదలైన విధాన నిర్ణయాల రూపకల్పనలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు సంబంధిత అధ్యాపకులను మరియు అధ్యాపక సంఘాలను భాగస్వాములుగా చేర్చి వారి సూచనలు ,సలహాలు తప్పకుండా తీసుకున్నప్పుడే ఆ విధానాలు విజయవంతం అయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. సమావేశానికి విచ్చేసిన ఇంజనీరింగ్, డిగ్రీ, ఇంటర్మీడియట్, విశ్వవిద్యాలయాలు, ట్రిబుల్ ఐటీ విద్యాసంస్థల అధ్యాపకులు ఈ సందర్భంగా అధ్యాపకులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన చర్చించడం జరిగింది. అధ్యాపకులందరికీ ఒకటో తేదీనే జీతాలు విడుదల, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ ల అమలు సిపిఎస్ విధానం తీసివేసి పాత పెన్షన్ విధానము అమలు ,మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల విడుదల ,డిగ్రీ ప్రవేశాలు వీలైనంత తొందరగా జరపటం, ఇంటర్మీడియట్ కళాశాలలో 9:30 నుంచి 4:30 వరకు కళాశాల తరగతులు నిర్వహణ ,డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీలు ,మొదలైన సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా తీర్మానించటమైనది. ఈ సమావేశంలో ఏ బి ఆర్ ఎస్ ఎం ప్రతినిధులు ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డి, ప్రొఫెసర్ సత్యమూర్తి, డాక్టర్ రంగనాయకులు ,డాక్టర్ సునీల్ రెడ్డి ,డాక్టర్ దేవకి మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

# ఇరిగేషన్ పనుల్లో కాకాణి దోపిడీ రూ.150 కోట్లకు పైనే

ఉదయం న్యూస్
ఒక్క షట్టర్ మార్చకుండానే రెండు, మూడు సార్లు మార్చినట్టు చూపి రూ.9 కోట్లు స్వాహా ప్యాకేజీల పేరుతో పనులను సీఈ తిరస్కరించినా అప్పటి ఎస్ఈ సహకారంతో ఆమోదంరాజకీయాలకు అతీతంగా రైతుల మధ్యలోకి వచ్చి ఫలానా పని చేశానని చెప్పే దమ్ము కాకాణికి ఉందా చేయని పనికి ఒక్క రూపాయి బిల్లు చేసినా ఊరుకునే ప్రసక్తే లేదు..ఆ ప్రయత్నం చేసిన అధికారులు ఫలితం అనుభవించాల్సిందే వైసీపీ పాలనలో జరిగిన దోపిడీపై విచారణ జరిపిస్తాం..కాకాణి అండ్ బ్యాచ్ అవినీతిపై తాడో పేడో తేల్చుకుంటాం కాకాణిలా మేం ఊళ్లోళ్ల సొత్తుకు పుట్టలేదు..ఆ మనస్తత్వం మాకు, మా నాయకులకు లేదుమనుబోలు మండల పరిధిలోని బండేపల్లి, మడమనూరు గ్రామాల వద్ద బండేపల్లి కాలువను పరిశీలించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
2019కి ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో క్రాస్ రెగ్యులేటర్లకు బిగించిన షట్టర్ల పరిశీలన..ఆ షట్టర్లకు ఒకటికి మూడు సార్లు బిల్లులు చేసుకున్న కాకాణి బ్యాచ్ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క షట్టర్ కూడా మార్చలేదని స్పష్టం చేసిన రైతులు, రైతు నాయకులు మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్ ఇరిగేషన్ పనులను దోపిడీకి వనరుగా మార్చుకున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి ఒక్క షట్టర్ల మార్పు పేరుతోనే రూ.9 కోట్లకు పైగా దోపిడీ2019లో వైసీపీ అధికారంలోకి రాగానే దోపిడీకి తెరలేపారు బండేపల్లి కాలువపై ఆ ఏడాది డిసెంబర్ లో ఓ షట్టర్‌పిరిట రూ.19 లక్షలు డ్రా చేశారు..అదే షట్టర్ పై ఏడాది గడవక ముందే మరో రూ.9 లక్షలు బిల్లు చేసుకున్నారు రెండు సార్లు బిల్లులు చేసుకున్నా ఒక్కసారి కూడా షట్టర్ మార్చిన పాపాన పోలేదు అదే బండేపల్లి కాలువకు రెండు వైపులా ట్రెంచ్ కొట్టినట్టు రూ.2 కోట్లు జేబుల్లో వేసుకున్నారు..కనీసం సవిటికాలువ తవ్వినట్టు కూడా ఆనవాళ్లు లేవు పనులు చేయకపోయినా ఇప్పుడు బిల్లులు పొందే ప్రయత్నాల్లో ఉన్నారని తెలిసిందిరాజకీయాలకు అతీతంగా రైతుల సమక్షంలో పనులు జరిగాయో, లేదో ఆరా తీయమని అధికారులకు సూచిస్తున్నా పని జరిగివుంటే నిరభ్యంతరంగా బిల్లులు చెల్లించేయండి..అదే చేయని పనులకు బిల్లులు చేస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదు క్రాస్ రెగ్యులేటర్ల వద్ద ఇసుక బస్తాలు వేసుకుని గతంలో రైతులు కాపాలా కాస్తూ నీటిని మల్లించుకునే వారు2019కి ముందు రైతులకు ఇబ్బంది లేకుండా క్రాస్ రెగ్యులేటర్ల వద్ద షట్టర్ నిర్మాణ పనులను నాణ్యతతో చేశాం. ఒక్కో క్రాస్ రెగ్యులేటర్ కు రూ.10 లక్షల చొప్పున ఖర్చు పెట్టాంఎలాంటి పనులు చేయకుండా ఆ క్రాస్ రెగ్యులేటర్లకు కూడా రెండు మూడు సార్లు షట్టర్లు మార్చినట్టు దోపిడీకి పాల్పడ్డారు రైతులకు తీరని అన్యాయం చేసిన శ్రీధర్ ఇంజనీరింగ్ కంపెనీని కూడా వదిలే ప్రసక్తే లేదు ప్రతి పనిపై విచారణ జరుగుతుంది...దోపిడీకి పాల్పడిన వారి విషయంలో తాడో పేడో తేల్చుకుంటాంవైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.150 కోట్ల దోపిడీ జరిగింది2023లో ప్యాకేజీల పేరుతో పనులు చేయకుండానే రూ.18.50 కోట్లు తినేందుకు స్కెచ్ వేశారు పనులు జరగకుండా ఒక్క రూపాయి బిల్లులు చెల్లించినా సంబంధిత అధికారులదే బాధ్యత ప్యాకేజీ పనులను సీఈ తిరస్కరించినా ఎన్నికలకు ముందు హడావుడిగా చెల్లించే ప్రయత్నం చేసిన ఎస్ఈ ఇటీవలేఉద్యోగ విరమణ చేశారు దుర్మార్గాలు చేసిన వారు ఎక్కడ ఉన్నా వదిలే ప్రసక్తే లేదు జీతాలతో పాటు పర్సంటేజీలు తీసుకుంటూ అసలు పనులే చేయకపోయినా దుర్మార్గంగా బిల్లులు చేస్తారా అన్నదాతకు అన్యాయం చేసిన ప్రతి ఒక్కరూ అనుభవించక తప్పదు ఐదు ప్యాకేజీల పేరుతో బిల్లులు చేసుకునే ప్రయత్నం చేసిన వారు కూడా ఫలితం అనుభవించాల్సిందే రైతుల కోసం ఏ ఇరిగేషన్ పనిచేశారో గ్రామాల్లోకి వచ్చి చూపాలని కాకాణి గోవర్ధన్ రెడ్డికి సవాల్ విసురుతున్నా రాజకీయాలకు అతీతంగా రైతుల్ని పిలిచి ఫలానా పని చేశామని చూపించాలి గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎంతో నాణ్యతతో చేసినా పనులకు కూడా బిల్లులు రాకుండా వైసీపీ నాయకులతో కేసులు వేయించి అడ్డుకున్నాడు పనులు చేసిన వారు న్యాయపోరాటం చేసి ఏడేళ్ల తర్వాత బిల్లులు పొందుతున్నారు రైతుల కోసం పనులు చేసిన వారు అప్పులకు వడ్డీ కట్టి నష్టపోయారు..వైసీపీ నేతలు మాత్రం పనులు చేయకుండానే మెక్కేశారు అన్నదాతల ప్రయోజనాలను ఫణంగా పెట్టి దోచేసిన వందల కోట్ల రూపాయలను కరోనా ప్యాలెస్ లో దాచేశాడు పనులు చేసి నాలుగు రూపాయలు సంపాదించుకుంటే అభ్యంతరం లేదు..ఏ పనీ చేయకుండానే బిల్లులు చేసుకోవడం దుర్మార్గం వేలాది మంది రైతుల కడుపు కొట్టేందుకు కాకాణికి మనస్సు ఎలా వచ్చిందో కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు రూ.12 కోట్ల విలువతో 160 పనులకు పైగా చేశారు..అవి కూడా ఏ ఊరికి ఆ ఊరి రైతుల ఆధ్వర్యంలో నాణ్యతగా జరిగాయి కాకాణిలా నేను, నా కొడుకు ఊళ్లోళ్ల సొత్తు కోసం పుట్టలేదు...కడుపు నిండా మెక్కి కరోనా హౌస్ లో పడుకోలా మా జీవితం అంతా ప్రజల మధ్యే సాగుతోంది..పనులు చేయకుండా బిల్లులు చేసుకునే మనస్తత్వం మాది కాదు..మా నాయకులది కాదు

# పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

## కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లు ముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది.సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా
చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి
ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే
సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు.దేవ విభజన, స్వాతంత్రా÷-యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు నెహ్రూ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము.

# జాతీయలోక్ అదాలత్






**ఉదయం న్యూస్**

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి గారైన జి. కబర్థి ఆధ్వర్యంలో శనివారం 13-12-2025 న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలలో 19577 కేసులు పరిష్కారం అయ్యాయి. 197 మోటార్ ఆక్సిడెంట్ కేసులలో 6,34,62,000/- బాధితులకు నష్టపరిహారంగా ఇన్సూరెన్స్ కంపెనీల నుండి ఇప్పించడం జరిగినది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 28 బెంచీలను ఏర్పాటు చేసి 284 సివిల్ కేసులు, 197 మోటార్ యాక్సిడెంట్ కేసులు, 19096 క్రిమినల్ కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు,ఏడవ అదనపు జిల్లా జడ్జి లక్ష్మి రాజ్యం, కర్నూలు బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ మరియు జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్,జూనియర్ సివిల్ జడ్జి అనూష, కోర్టుమా నిటరింగ్ సి ఐ. రామానాయుడు, న్యాయ వాదులు, బ్యాంక్ అధికారులు, బి యస్ యన్ యల్ అధికారులు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఆదోని జిల్లా ఏర్పాటు చెయ్యాలని JAC ఆధ్వర్యంలో ఆలూరు లో రెండవ రోజు %జీూజ% కి మద్దతు తెలిపిన ఆలూరు మదాసి మదారి కురువ సంఘం నాయకులు కనక శ్రీ యూత్ మిత్రులు

# ఉపాధి యావరేజ్ వేజ్ రేట్‌ను అధిగమించి జిల్లా ర్యాంకును మెరుగుపర్చాలి

**నంద్యాల, డిసెంబరు 12 :-**ఉదయం న్యూస్

ఉపాధి హామీ పథకంలోని యావరేజ్ వేజ్ రేటును అధిగమించి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎపిడిలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల పురోగతిపై ఎపిడిలు, ఎపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17, 18 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నందున, ఉపాధి హామీ బడ్జెట్‌కు సంబంధించిన పనులను వేగవంతం చేసి జిల్లాను మెరుగైన ర్యాంకులో నిలపాలని ఎపీడీలను ఆదేశించారు. లేబర్ బడ్జెట్ అమలులో డోన్, ప్యాపిలి, ఔక్, చాగలమర్రి, బనగానపల్లె మండలాలు తక్కువ పురోగతి నమోదు చేశాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మస్టర్స్‌ను వెంటనే అప్డేట్ చేసి సోమవారం నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..

ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి.

ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణాూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్ఫరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్చైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి.చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..





శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయుల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది

చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.



పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.



# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయొద్దు




ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు.

ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.




అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.





ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.





# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..



కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించడు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం. పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి. బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.



ఉదయం



# ఆయనొక లెజెండ్ : ఆనంద్ మహీంద్ర



తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో మెగాస్టార్ చిరంజీవి, ఆనంద్ మహీంద్ర భేటీ అయ్యారు. చిరంజీవి వినయం, నేర్చుకోవాలనే తపన తనను ఆకట్టుకున్నాయని మహీంద్ర తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. చిరంజీవి ఒక లెజెండ్ అని కొనియాడారు. మరోపక్క హైదరాబాద్‌ను ఫిల్మ్ హబ్‌గా మార్చాలనే సీఎం రేవంత్ రెడ్డి విజన్‌ను చిరంజీవి ప్రశంసించారు. ఈ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధికి, సినిమా రంగానికి కొత్త ఊపునిస్తుందని విశ్వసించారు. ఈ మేరకు ఎక్స్ లో ట్వీట్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రతో సహా పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్ర - చిరంజీవి కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఫోటోని ఆనంద్ మహీంద్ర సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు.

"నిన్న హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో నేను పాల్గొన్నాను. రాష్ట్రానికి సంబంధించిన విజన్ 2047 ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడే అవకాశం దక్కింది. ఫైనల్ గా మెగాస్టార్ చిరంజీవి గారిని కలవడం ఒక ఊహించని సర్ప్రైజ్. ఆయన ఒక లెజెండ్, కానీ ఆయనలో ఉన్న వినయం, నిజమైన ఉత్సుకత నన్ను మరింత ఆకర్షించాయి. నేర్చుకోవాలనే క్యూరియాసిటీ, వినయంతో వినడం.. ఈ రెండు లక్షణాలు సినిమా నుండి వ్యాపారం వరకు, విధానాల వరకు ఏ రంగంలోనైనా స్థిరమైన విజయానికి పునాది అనే విషయాన్ని చిరంజీవి మరోసారి గుర్తు చేశారు" అని ఆనంద్ మహీంద్ర ఎక్స్ లో పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీలో మంగళవారం జరిగిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కి తనను గెస్టు గా ఆహ్వానించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్‌రెడ్డి విజన్ చాలా గొప్పదని కొనియాడారు. "నిన్న ఫ్యూచర్ సిటీలో జరిగిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కార్యక్రమానికి నన్ను అతిథిగా ఆహ్వానించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి నా ధన్యవాదాలు. 'తెలంగాణ రైజింగ్ - 2047' విజన్ లో భాగంగా.. అన్ని రంగాలతో పాటు సినిమా రంగానికి సైతం ప్రాముఖ్యతను ఇస్తూ.. హైదరాబాద్ ను ఫిల్మ్, ఎంటర్టైన్మెంట్ గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దాలనే విజన్ చాలా గొప్పది" "ఈ మహత్తర కార్యాచరణలో నా దిశా నిర్దేశం కోరడం.. నాకు ఎంతో ఆనందదాయకం. రేవంత్ రెడ్డి గారి విజన్, అలాగే ప్రభుత్వ ప్రోత్సాహంతో మన నుండి మరెన్నో వరల్డ్ క్లాష్ ప్రాజెక్ట్స్ రూపుదిద్దాలని, ప్రపంచ సినిమా హైదరాబాద్ పై దృష్టి సారిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. ఈ బృహత్తర కార్యక్రమంలో నాతో పాటు పాల్గొన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని చిరంజీవి ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. రేవంత్ రెడ్డితో కలిసి దిగిన ఫోటోని పంచుకున్నారు.

# హైకోర్టులో పిటిషన్..



నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2' సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, టికెట్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన ఈ పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టనుంది. స్పెషల్ షోల నిర్వహణపై కూడా హైకోర్టులో విచారణ జరగనుంది.

'అఖండ 2' సినిమాకి రెండు తెలుగు రాష్ట్రాల్లో అదనపు రేట్లు వచ్చిన సంగతి తెలిసిందే. టికెట్ రేట్లు, ప్రీమియర్ షోలకి అనుమతిస్తూ ముందుగా ఏపీ ప్రభుత్వం కొత్త జీవో జారీ చేయగా.. బుధవారం తెలంగాణ గవర్నమెంట్ కూడా మూడు రోజులపాటు టికెట్ రేట్స్ హైక్ ఇస్తూ జీవో విడుదల చేసింది. అదనపు రేట్ల ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు వెళ్తుందని తెలిపింది. అయితే ఈ సినిమా టికెట్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలైంది. 'అఖండ 2' మూవీ టికెట్ హైక్స్ ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోని రద్దు చేయాలని కోరుతూ శ్రీనివాస్ రెడ్డి అనే న్యాయవాది తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాన్ని న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. టికెట్ ధరలతో పాటు స్పెషల్ షోల నిర్వహణపై కూడా హైకోర్టులో విచారణ జరపనున్నారు.

# యాంటీ ఏజింగ్‌పై రీసెర్చ్ చేయాలి







జియో హాట్‌స్టార్ మంగళవారం చెన్నైలో 'సౌత్ అన్‌బౌండ్' ఈవెంట్ నిర్వహించింది. కమల్ హాసన్, మోహన్ లాల్, అక్కినేని నాగార్జున, విజయ్ సేతుపతి వంతు స్టార్ హీరోలు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భగా నాగార్జునపై విజయ్ సేతుపతి సరదా వ్యాఖ్యలు చేశారు. నాగార్జున వయసు పెరగకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, యాంటీ ఏజింగ్‌పై రీసెర్చ్ చేయాలని సూచించారు. బిగ్‌బాస్ హోస్టింగ్ అనుభవాలను పంచుకుంటూ, రియాలిటీ షోల గురించి ఆసక్తికర విషయాలు తెలిపారు. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ 'సౌత్ అన్‌బౌండ్' పేరుతో మంగళవారం గ్రాండ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ సందర్భంగా త్వరలో తమ ఫ్లాట్ ఫామ్ లో స్ట్రీమింగ్ చేయబడే సినిమాలు, ఒరిజినల్ మూవీస్, వెబ్ సిరీస్ లను ప్రకటించారు. చెన్నైలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. దక్షిణాది అగ్ర హీరోలు కమల్ హాసన్, మోహన్ లాల్, అక్కినేని నాగార్జున, విజయ్ సేతుపతి తదితరులు ఈ ఈవెంట్ లో సందడి చేశారు. ఈ సందర్భంగా నాగ్‌పై విజయ్ సేతుపతి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. "నాగార్జున గారు జెంటిల్ మ్యాన్. నా చిన్నప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పటికీ ఆయన అలానే ఉన్నారు. ఆయనకు వయసు ఎందుకు పెరగడం లేదో నాకు తెలియడం లేదు. యాంటీ ఏజింగ్‌పై రీసెర్చ్ చేసేవారు ఉంటే, ఈయన్ని తీసుకెళ్లి కొన్ని రోజులు పరీక్షించాలి. ఆయన హెయిర్ కూడా అప్పటి నుంచి ఇప్పటి వరకూ అలానే ఉంది. చాలా హ్యాండ్సమ్ గా, ఎనర్జీగా ఉన్నారు. చిన్నప్పుడు నేను టీవీల్లో చూసినట్లే ఉన్నాడు. సేమ్ అదే లుక్ లో ఉన్నాడు. నా మనవళ్లు పెద్దవాళ్ళైనా నాగార్జున మాత్రం అలానే ఉంటారు" అని సరదాగా అన్నారు.'బిగ్ బాస్' తెలుగు రియాలిటీ షోకి కింగ్ నాగార్జున హోస్టింగ్ చేస్తుండగా.. తమిళ 'బిగ్ బాస్' సీజన్ 8కి విజయ్ సేతుపతి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.

బిగ్‌బాస్‌కు హోస్టుగా వ్యవహరించడంపై నాగార్జున మాట్లాడుతూ.. "నేను మొదట్లో ఈ షో చేయనని చెప్పాను. కానీ ఒకసారి హోస్ట్ చేయడం ప్రారంభించిన తర్వాత, అది వ్యసనంగా మారిపోయింది" అన్నారు. విజయ్ సేతుపతి మాట్లాడుతూ..

ఇలాంటి రియాలిటీ షోకి వ్యాఖ్యతగా ఉండడం చాలా సులభమని అన్నారు. ప్రజలు ఎప్పుడు, ఎలా ప్రవర్తిస్తారో తెలుసుకొనే అవకాశం ఈ షో ద్వారా వచ్చిందన్నారు."నాగ్ సర్ చెప్పినట్లుగా, నేను కూడా మొదట్లో 'బిగ్ బాస్' షో హోస్ట్ చేయలేనని చెప్పాను.

# 'రాజాసాబ్' తీసేవాడిని కాదు

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజాసాబ్'. ఇది మారుతి కెరీర్‌లో అతి పెద్ద మూవీ. ఇప్పటి వరకూ చిన్న, మీడియం రేంజ్ బడ్జెట్ సినిమాలే తీసిన ఆయన.. ఇప్పుడు ఏకంగా వందల కోట్ల ప్రాజెక్ట్ ని డీల్ చేస్తున్నారు. గతంలో మారుతి ఒక బూతు డైరెక్టర్ అని, డబుల్ మీనింగ్ చిత్రాలు తీస్తాడని తెగ ట్రోల్ చేసేవారు. అయితే ట్రోల్స్ లేకపోయి ఉంటే తాను రాజాసాబ్ లాంటి సినిమా తీసేవాడిని కాదని అంటున్నారు

' 3 రోజెస్ సీజన్ 2 ' వెబ్‌సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతీ మాట్లాడుతూ.. "చాలా పనులు ఉన్నా యి. ఇక్కడ ఉన్నాను కానీ, నా బ్రెయిన్ అంతా ఎక్కడో ఉంది. 'మూడేళ్ళ క్రితం కరోనా టైంలో ఒక చిన్న ఆలోచనలో నుంచి 3- రోజెస్ పుట్టింది. అరవింద్ గారికి ఫస్ట్ టైం 3 రోజెస్ గురించి చెప్పినప్పుడు చాలా బాగుంది అన్నారు. అప్పుడు దాని బాధ్యత భుజాల మీద వేసుకున్నాడు. త్రీ రోజెస్ లో ముగ్గురు హీరోయిన్స్ అయితే, కనిపించని హీరో ఎస్కేఎన్. నిజంగా హీరోనే.. అందులో డౌటే లేదు. ఎందుకంటే ఒక షో సక్సెస్ఫుల్ గా రన్ అవ్వాలంటే, దాన్ని ఆడియన్స్ లోకి తీసుకెళ్ళాలి. ఈ వెబ్ సిరీస్ చూస్తుంటే ఒక సినిమా చూస్తున్నట్టు అనిపించింది. ఆహా టీం సక్సెస్ ఫుల్ గా ఈ షోని నిర్వహించింది""ముగ్గురు అమ్మాయిలకి మద్దతుగా ఇంకొక ఆరుగురు హీరోయిన్స్ వచ్చి నిలబడ్డారంటే, నిజంగా గ్రేట్. ఆ ఈ సీజన్ ని ఇంత బాగా క్వాలిటీగా రాసిన రవి, సందీప్ కి అభినందనలు. సందీప్ నిజంగా చాలా ఫ్యూచర్ ఉన్నోడు. రవి ఇప్పుడు 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా చేస్తున్నాడు. 3-రోజెస్ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెప్తున్నాను. 'ప్రతిరోజు పండుగ' సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ చేసిన సూర్యని ఇవాళ హీరోగా చూడటం చాలా హ్యాపీగా ఉంది. తెలుగు అమ్మాయిలని ఎంకరేజ్ చేస్తామని అందరూ చెబుతుంటారు. ఎంకరేజ్ చేయడం అంటే ఇది. స్టేజ్ మీద ఇలా చూపించడం" అని మారుతీ అన్నారు.





# రామ్ చరణ్ గుర్తొస్తున్నాడు..

యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల 'మోగ్లీ 2025' సినిమాతో అలరించడానికి వస్తున్నాడు. 'కలర్ ఫోటో' దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన ఈ సినిమా డిసెంబర్ 13న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ముందు రోజు రాత్రి ప్రీమియర్ షోలు వేస్తున్నారు. తాజాగా నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా వచ్చిన రానా దగ్గుబాటి.. రోషన్ నటనను మెచ్చుకుంటూ, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సినిమాపై టీంకి ఉన్న ప్యాషన్, విజువల్స్, మ్యూజిక్ అద్భుతంగా ఉన్నాయని రానా తెలిపారు.

'నిర్మలా కాన్వెంట్' మూవీతో తెరంగేట్రం చేసిన యాంకర్ సుమ కుమారుడు రోషన్ కనకాల.. 'బబుల్ గమ్' అనే సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. కాస్త గ్యాప్ తీసుకొని 'మోగ్లీ 2025' మూవీతో అలరించడానికి వస్తున్నాడు. 'కలర్ ఫోటో' ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్ గా నటించింది. డిసెంబర్ 13న ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దీనికి రానా దగ్గుబాటి , మారుతి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

రానా మాట్లాడుతూ.. "మోగ్లీ' టెక్నిషియన్స్ అందరితో నాకు చాలా కాలంగా అనుబంధం ఉంది. డీఓపీ మారుతితో 'బాహుబలి' సినిమాకి వర్క్ చేశాను. ఆరేడు సంవత్సరాలు అలా గడిచిపోయాయి. సందీప్ రాజ్ దర్శకుడు కాకముందే నాకు తెలుసు. ఫస్ట్ ఒక అద్భుతమైన సినిమా చేశాడు. ఐదేళ్ల నిరీక్షణ గురించి అతడు బాధ పడుతున్నాడు. టైం అనేది టెంపరరీ.. సినిమాలు శాశ్వితం. 'కలర్ ఫోటో' ఎప్పటికీ ఉంటుంది.. అలానే మోగ్లీ కూడా ఎప్పటికీ ఉంటుంది. కాబట్టి టైం గురించి నువ్వు చింతించకు. నీ ఫిల్మోగ్రఫీ చూసుకున్నప్పుడు అలా అనిపించదు. అందుకే ఎప్పుడూ దాని గురించి వర్రీ అవ్వకు" అని అన్నారు.

"జంగిల్ బుక్ లోని మోగ్లీ అనే పేరు ఈ సినిమాకి పెట్టుకున్నారు. ఇంకో క్యారక్టర్ కి కిష్టోఫర్ నోలన్ అని పెట్టారు. తప్పకుండా ఇది మ్యాడ్ నెస్ ఇస్తుందని అనుకుంటున్నాను. సందీప్ రాజ్, బండి సరోజ్ కుమార్ మాట్లాడుతున్నప్పుడు అసలు నేను 'మోగ్లీ' ఫంక్షన్ కివచ్చానా , అఖండ ఈవెంట్ కి వచ్చానా అనిపించింది. ఈ టీంకి సినిమా పట్ల ఎంతో ప్యాషన్, ప్రేమ ఉన్నాయి. ట్రైలర్ లో విజువల్స్, మ్యూజిక్ అమేజింగ్ గా ఉన్నాయి. కాల భైరవ ఫెంటాస్టిక్ మ్యూజిక్ ఇచ్చాడని భావిస్తున్నాను. హీరోయిన్ సాక్షి సాగర్ కి ఆల్ ది బెస్ట్. విశ్వ ప్రసాద్ ఒక అద్భుతమైన నిర్మాత. ఆయన నిజంగా తెలుగు సినిమాకు దొరికిన ఒక ఆణిముత్యం. కార్పొరేషన్ తరహాలో ఒక కంపెనీని నడుపుతూ అన్ని రకాల సినిమాలు చేస్తున్నారు"



# ఓటీటీలోకి వచ్చేసిన అల్లరి నరేష్ కొత్త సినిమా..

అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' చిత్రం థియేటర్లలో ఆశించినంతగా ఆడకపోయినా, ఇప్పుడు సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. నవంబర్ 21న విడుదలైన ఈ సినిమా, కేవలం మూడు వారాల్లోనే అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ అందుబాటులో ఉన్న ఈ చిత్రం, ఓటీటీలో మంచి ఆదరణ పొందుతుందని భావిస్తున్నారు.

ఇటీవల కాలంలో థియేటర్లలోకి వచ్చిన సినిమాలు నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. కొన్ని నాలుగు వారాల్లో, మరికొన్ని మూడు వారాల్లో డిజిటల్ వేదికలపై సందడి చేస్తున్నాయి. మొన్నటికి మొన్న రాజ్ తరుణ్ నటించిన 'పాంచ్ మినార్' మూవీ వారం రోజుల్లోనే ఓటీటీలో ప్రత్యక్షమై అందరికీ షాక్ ఇచ్చింది. ఇప్పుడు లేటెస్టుగా అల్లరి నరేష్ కొత్త సినిమా సైలెంట్ గా మూడు వారాలకే ఓటీటీలో స్ట్రీమింగ్ చేయబడుతోంది.

అల్లరి నరేష్ హీరోగా నటించిన సినిమా '12ఏ రైల్వే కాలనీ'. ఇందులో కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటించింది. నాని కాసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సాయి కుమార్, గెటప్ శ్రీను, వైవా హర్ష తదితరులు ఇతర పాత్రలు పోషించారు. నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది. అయితే ఈ మూవీ ఎలాంటి ప్రచారం లేకుండా ఇప్పుడు సడన్‌గా ఓటీటీలోకి వచ్చేసింది.

12ఏ రైల్వే కాలనీ' సినిమా ఈరోజు (డిసెంబర్ 10) నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటుగా తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులో ఉంది. థియేటర్లలో పెద్దగా ఆడలేదు కాబట్టి, ఓటీటీలో ఈ చిత్రానికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి.





Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.